

## పూసాలలో ఘనంగా గోరింటాకు వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జులై-22 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళలు గోరింటాకు వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు.అమ్మవారి ఫోటోకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముత్తయిదులు అంతా కలిసి గోరింటాకు లను నూరి అమ్మవారికి పెట్టిన అనంతరం మిగతా మహిళలంతా తమ చేతులకు కాళ్లకు అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ, ఆషాడ మాసంలో మహిళలు తప్పనిసరిగా గోరింటాకు సంబరాలు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అనంతరం మహిళలందరూ తీర్థప్రసాదాలు స్వీకరించి తమ కాలనీలోని మహిళలందరికీ గోరింటాకు తో అలంకరించారు ఈ కార్యక్రమంలో చొప్పరి రాజేశ్వరి,వడాల వకుల, వడాల రంగమ్మ, వెంకటలక్ష్మి, ఉస్తేం ఉమ, స్వరాజ్య%శీ%, వైద్య స్రవంతి, హేమలత, మీనాక్షి, అమ్ములు, పెద్దలు ఉస్తేం లక్ష్మీనారాయణ, వైద్య లక్ష్మణ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## భూతగాదాల కారణంగా మూలరాంపూర్ గ్రామంలో వ్యక్తి హత్య



ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.22 జూలై: మూలరాంపూర్ గ్రామానికి చెందిన గూడ గంగాధర్ %ం/శీ% చిన్న రాజన్న,43 సం.లు, పెరిక అనున్నతునికి మరియు అతని పెద్దనాన్న కొడుకు అయిన గూడ రవి %ం/శీ% నడిపి రాజన్న,36 సం.లు అనువారికి గత రెండు సంవత్సరాలుగా 12 గంటల వ్యవసాయ భూమి విషయంలో గొడవలు జరుగుతుండగా తేదీ: 09.07.2025 రోజున సాయంత్రం అందాదా 04:40 గం ల సమయంలో గూడ గంగాధర్ అను వ్యక్తి అతని పొలంలో ఒడ్డులు చెక్కుతూ అతని హద్దు దాటి గూడ రవి యొక్క ఒడ్డును చెక్కుతుండగా అలా ఎందుకు చెప్తున్నావ్ నడవడానికి దారి ఉండదు అని అడిగినందుకు అతని చేతిలో గల పారతో గూడ రవి అనునతన్ని గుడా గంగాధర్ అనునతను విచక్షణారహితంగా అతని మొహం పై మరియు తలపై పారతో దాడి చేయగా గూడ రవిని చికిత్స నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి అక్కడినుండి నిజామాబాద్ లోని మనోరమ హాస్పిటల్ కి తరలించగా అదే రోజున అతని భార్య అయిన గూడ రజిత %ఎ/శీ% రవి,32 సం.లు అనునామే ఫిర్యాదు మేరకు అదే రోజున హత్యాయత్నం కేసు నమోదు చేయనైనది,నిన్నటి రోజున అనగా తేదీ: 21.07.2025 రోజున మనోరమ హాస్పిటల్ నుండి నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలిస్తుండగా సాయంత్రం అందాల 3:30 గం.ల సమయంలో మరణించినట్లుగా అతని భార్య గూడా రజిత ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేయనైనది. సంఘటన స్థలాన్ని మెట్పల్లి సీఐ వి అనిల్ కుమార్,ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ పరిశీలించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

వాయిస్ టుడే న్యూస్, జూలై 22 మేడిపల్లి : మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసి వారు మాట్లాడుతు, పేద ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉంటూ సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, ఆధ్వర్యంలో ఐదో డివిజన్ ఎన్.ఐ.ఎన్ కాలనీ చెందిన బత్తుల మల్లారెడ్డి కుటుంబానికి మంజూరైన 50,000/- రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును వజ్రష్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభాగ్యులకు ఆపన హస్తము అందిస్తుందని, మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదో డివిజన్ కు చెందిన పబ్బు సత్యనారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం

ఖమ్మం ,జూలై 22( వాయిస్ టుడే ): పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషిగా, శ్రీ చైతన్య స్కూల్ (మామిళ్లగూడెం బ్రాంచ్) స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఇవాళ గ్రీన్ ఇండియా మిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు అతిథులు అందరూ కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ"పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న వయస్సులోనే పిల్లల్లో ఈ బాధ్యతాభావాన్ని కలిగించడం అత్యంత అవసరం ఈ గ్రీన్ ఇండియా మిషన్ ద్వారా విద్యార్థుల్లో అవగాహన కలిగించడమే మా లక్ష్యం." అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హరిత నినాదాలు చేయడంతో పాటు, పర్యావరణానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పెసర ప్రభాకర్ రెడ్డి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,లయన్స్ క్లబ్స్ జిల్లా చైర్ పర్సన్ కన్మంత రెడ్డి ఉపేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్, డాక్టర్ శీలం రెడ్డి సరీన్ రెడ్డి , లయన్స్ క్లబ్ సెక్రటరీ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణంపై చైతన్యం కలిగించడంతోపాటు, వారిని సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దతాయి,అని తెలియజేశారు". ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ , హై స్కూల్ అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు , హై స్కూల్ అకాడమిక్ డీన్ ఉమా మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






## కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాయి మెరిట్ హై స్కూల్ పూర్వ విద్యార్థికి సన్మానం

ముదిగొండ మండలం జూలై 22 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన అన్నేగాని వెంకటేశ్వర్లు, నాగమణిల, కుమారుడు పదవ తరగతి వరకు సాయి మెరిట్ హై స్కూల్ కమలాపురం నందు చదివిన యశ్వంత్ ఇంటర్మీడియట్, ఎంసెట్, మెయిన్స్ లో మొదటి స్థానం ఉత్తీర్ణత సాధించినందుకు కల్లుగీత కార్మిక సంఘం ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ యశ్వంత్ ముందు ముందు పై చదువులలో మొదటి స్థానంలో నిలిచి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి ఉద్యోగం సాధించి అందరి మన్ననలు పొంది ఆదర్శవంతంగా ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండం కరుణాకర్, ముదిగొండ మండల కార్యదర్శి మొక్క నాగేశ్వరావు, సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు కోటయ్య ,వంగా పవన్ స్థానిక సొసైటీ అధ్యక్షులు తండు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చిర్రా కిట్టయ్య, బుడిగ లిల్లీ కృష్ణ, తండు గోపయ్య, నేరెళ్ల నరసింహారావు, అన్నేగాని ఉపేందర్, మంద నాగేశ్వరరావు, ఆమడగాని రామచంద్రయ్య, యశ్వంత్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీ అభివృద్ధికి ప్రణాళిక: తుమ్మల



ఖమ్మం వ్యవసాయం: పాడి పంటలను ప్రోత్సహించటమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం విజయ డెయిరీని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ 50ఏళ్ల క్రితం విజయ డెయిరీ ప్రారంభమైందని, ప్రస్తుతం ఈ భవనాన్ని ఆధునికీ కరించాల్సిన అవసరం ఉందన్నారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా విద్యుత్తు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదని చెప్పారు. నగరపాలక సంస్థ ద్వారా తాగునీటి సరఫరాకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. డెయిరీ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మురుగు నీరు లోపలికి వస్తుందని, ఇందుకోసం డైవర్షన్ డ్రైన్, ప్రహరీ నిర్మించాలని సూచించారు. చిల్లింగ్ యూనిట్ల ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గిపోవటంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని వివరించారు. యూరియాతో తయారు చేసే కల్తీపాలు ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. విజయ డెయిరీ ద్వారా రోజూ 5 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం ద్వారా పాడిరైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విజయ డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్షిస్తానని చెప్పారు. మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నర్సింహారావు, జీఎం మధుసూదన్, డీడీ రవికుమార్, మేనేజర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.సి మున్సిపల్ కార్మికులకు మూడు రోజుల విహారయాత్ర

వాయిస్ టుడే న్యూస్, జూలై 22 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 3, 4, 5 డివిజన్లలో పనిచేస్తున్న 15 మంది కార్మికులకు ఐదవ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగోని మహేశ్వరి శ్రీనివాస్ గౌడ్, గీతా కార్మిక సంఘం చైర్మన్ మూడు రోజుల విహారయాత్రను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వారిలో దుబ్బాక వెంకటేష్ గౌడ్, మాజీ గ్రామ పంచాయతీ నంబర్, దుబ్బాక జైహింద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చిలుముల శంకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బోడిగే సాయిరాం గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, బోడిగే రాజకుమార్ గౌడ్, దేశగోని ఆదిత్య రామ్ గౌడ్, టింకు, రాఘవేంద్ర రెడ్డి, అనుగ శంకర్ రెడ్డి, మరియు అడల కుమార్ ఉన్నారు. ఈ విహారయాత్ర కార్మికులకు కొంత విశ్రాంతిని, ఉల్లాసాన్ని అందించిందని నిర్వాహకులు తెలిపారు.

